జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 28 | జూన్ | 2025 ◆ పేజీలు : 5

## ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులకు ఆదేశించారు.ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం

2 లో...



- స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహణ
- ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు చెల్లించాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సమీక్షించిన అదనపు కలెక్టర్

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలి...

### - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి





# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర


**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కామారెడ్డి బహిరంగ సభలో,ఎన్నికల ప్రచారంలో,మేనిఫెస్టోలో బీసీలకిచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు,విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. ఇందుకోసం బాధ్యతగల ప్రతిపక్షంగా తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, కాంగ్రెస్ పాలకులు,నాయకత్వంతో మరింత వత్తిడి పెంచుతూనే ఉంటుందన్నారు. ఎంపీ వద్దిరాజు శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ

మిగతా 2 లో...

- ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొన్ని సంవత్సరాలు వేరే ఊరు వెళ్ళవలసి వచ్చింది
- ఈ లోపే నా భూమిని తమ పేరుపై పట్టా చేపించుకున్న బాబాయ్ కుమారుడు
- ఇందిరమ్మ ఇంటిని సైతం నిర్మించుకోకుండా చేస్తున్న వైనం
- అధికారులు సైతం పట్టించుకోవడం లేదని రైతు ఆవేదన

# నా భూమి పట్టా చేపించుకొని నన్నే బెదిరిస్తున్నారు

### ఓ గిరిజన రైతు ఆవేదన...





**తిరుమలాయపాలెం, జూన్ 27, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని మంగలి బండ తండ గ్రామపంచాయతీలో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన తన భూమిని తనకు కాకుండా చేశారంటూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొన్ని సంవత్సరాలు మేము ఊరు వదిలిపెట్టి వేరే ఊరు వలస వెళ్లిన సందర్భంలో ఆ టైమ్ను అదునుగా చూసుకొని తమ బాబాయి కుమారులు తమ పేరుతో ఉన్న పట్టా భూమిని తమకు తెలియకుండా వారి పేరుపై పట్టా చేపించుకొని

మిగతా 2 లో...

## ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

వివిధ శాఖల సంబంధిత అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించడం వంటి లక్ష్యంతో కలిగిని ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదా యాల్లో ఈ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించాలని, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు పట్టుబడిన పిల్లలను గుర్తించి తల్లిదండ్రు లకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి, అనాథ లుగా ఉంటే వారిని కేర్ హోమ్ కు తరలించే ప్రక్రియను దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ కోరారు.ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేశారని తెలిపారు. పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పలు పరిశ్రమలు, హోటల్స్, వ్యాపార సముదాయాలు, గోదాములు, గోదాములు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్–10లో భాగంగా గతేడాది 79 మందికి వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ ఏడాది అపరేషన్ స్మైల్ – 11 కార్యక్రమం ద్వారా 53 వెట్టి చాకిరీ నుండి రక్షించి 44 మంది బాలలను తల్లిదండ్రులు అప్పగించినట్లు తెలిపారు. మరో 9 మందిని రెస్క్యూ హోమ్ తరలించినట్లు తెలిపారు. సమా వేశంలో అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, సత్యనారాయణ (DEO), విజయ భస్కర్ రెడ్డి, (డిప్యూటీ కమిషనర్ ,కార్మిక శాఖ) టి. విష్ణు వందన (డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్) డాక్టర్ చందన (నోడల్ ఆఫీసర్ హెల్త్ డిపార్ట్ మెంట్)అనిత (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు) ఇన్స్ పెక్టర్ స్వామి పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

- **ఆత్మీయ సమ్మేళనంలో టీడీజేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య.**



**నేలకొండపల్లి, జూన్ 27 ప్రజా జ్యోతి** :దివ్యాంగుల హక్కుల సాధన కోసం క్షేత్ర స్థాయి లో ఉద్యమించాలని భారత తెలంగాణ దివ్యాంగుల సమితి, టీడీ జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య పిలుపునిచ్చారు. మండలం లోని పైనంపల్లి లో శుక్రవారం దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... దివ్యాంగులు ఎదుర్కుంటున్న ప్రధాన సమస్యల పై ఉద్యమాలకు సిద్ధం కావాలని సూచించారు. గతంలో సంఘం చేసిన ఆందోళనలు స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీలు దివ్యాంగులకు సీట్లు కేటాయించాలని కోరారు. మండల కేంద్రం పోరాడి కార్యాలయం నిర్మాణం కోరకు స్థలం సాధించామని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో భవనం నిర్మాణం కోరకు సమిష్టిగా కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజెపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, సంఘం జేఏసీ నాయకులు రామకృష్ణ, చారీ, వెంకటేశ్వర్లు, సైదా, బ్రహ్మం, సఫియా, రాము, భద్రయ్య, వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలి : అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా మండలాల వారీగా ఎక్కడి నుంచి ఇసుక తీసుకోవాలో ప్రభుత్వం నిర్ణయించి ఇసుక రీచ్ లను కేటాయించిందని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా ఇసుక తరలించే పాయింట్ అందుబాటులో ఉంటే ఆ వివరాలను తహసిల్దార్ అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు హౌజింగ్ శాఖ ఏఇ నుంచి ఏ సమయంలో ఎన్ని ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందో వివరాలతో లేఖ అందించాలని అన్నారు.ఏఇ అందించిన లేఖ ఆధారంగా తహసిల్దార్ కూపన్ జారీ చేస్తారని, కూపన్ తో 3 రోజులలో సంబంధిత మండలానికి కేటాయించిన ఇసుక రీచ్ నుంచి ఇసుక తెచ్చుకోవాల్సి ఉంటుందని, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంటాయని, స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ లు నిర్వహిస్తున్నామని, ప్రతి ట్రాక్టర్ లోడ్ ఇసుకకు 200 రూపాయలు తహసిల్దార్ కార్యాలయం వద్ద చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.200 రూపాయలలో సగం వంద రూపాయలు మహిళా సంఘాలకు, 50 రూపాయలు స్థానిక గ్రామ పంచాయతీలకు, 50 రూపాయలు గ్రామీణ అభివృద్ధి శాఖకు వెళ్తాయని అన్నారు. ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక రీచ్ ల నుండి ఇసుక తరలించాల్సి ఉంటుందని అన్నారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కేటాయింపుపై అధికారులకు ఉన్న పలు సందేహాలను అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు.విపత్తు నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏర్పాటుకు చర్యలు విపత్తు నిర్వహణ కోసం అవసరమైన పరికరాలు అందుబాటులో పెట్టెందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ అన్నారు. టార్చ్ లైట్, లైఫ్ జాకెట్, స్పీకర్ మైక్ సెట్స్, బోట్లు, జిప్ కవర్, గజ ఈతగాళ్ళకు ఎంత వరకు అందుబాటులో ఉన్నాయో పరిశీలించాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మండల స్థాయిలో విపత్తు నిర్వహణ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఆపద మిత్ర, గజ ఈతగాళ్ళతో రెగ్యులర్ గా టచ్ లో ఉండాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 24 సభ్యులతో కూడిన ఎన్.డి.ఆర్ .ఎఫ్, 24 సభ్యులతో కూడిన ఎస్.డి.ఆర్ .ఎఫ్ బృందాలను స్టేషన్ చేసి పెట్టామని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా మైనింగ్ అధికారి సాయినాథ్, ఆర్డీవోలు నరసింహా రావు, ఎల్. రాజేందర్,డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, హౌజింగ్ ఏఇ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నా భూమి పట్టా చేపించుకొని నన్నే బెదిరిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి...)

నన్ను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధరావత్ మౌళి, తండ్రి సూర్య అనే రైతు తన ఆవేదనను మీడియాకు తెలియజేశారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి వారసత్వపరంగా మా నాన్న పేరు మీద ఉండవలసిన భూమిని మా బాబాయి కుమారుడు అయినా ధరావత్ భిక్ష, తండ్రి దేవల, వారి కుమారులు మురళి భిక్ష, లక్షిరామ్, వీరి యొక్క బావమరిది బానోత్ శీను అనే సదర వ్యక్తులు కలిసి తనకు తెలవకుండా నా పేరున ఉండవలసిన భూమిని వారి పేరుపై ఎక్కించుకొని పది సంవత్సరాల నుండి అనుభవిస్తూ నాకు కాకుండా చేశారు అని భూమి పట్టా చేపించుకోవటమే కాకుండా, తనను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తూ, పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ పెడితే బెదిరిస్తూ, ఊర్లో ఉంటే చంపుతామని బెదిరిస్తున్నారని వాపోయాడు కక్షపూరితంగా తనపై కేసులు పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు వారసత్వపరంగా తనకు రావలసిన భూమిని తనకు తెలియకుండా గతంలో తాను ఊరిలో లేని సమయం చూసి పట్టా చేపించుకొని ఇప్పుడు నాకు భూమి లేదు అంటూ నన్ను నాన్న రాక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని లీగల్గా తనకు భూమి ఉందని మా నాన్నగారి పేరు మీద పట్టా ఉన్నదని తాను మండల కేంద్రము నుండి తమ భూమి పత్రాలను సేకరించుకొని అన్ని రకాల పత్రాలు సమీకరించుకొని అధికారులకు చూపించిన గాని అధికారులు కూడా మొండిచేయి చూపించారని మీ భూమి తన పేరు మీద ఎలా ఎక్కించుకుంటారని మీరు ఎవరైనా భూమిని అమ్మి ఉంటారని మీ భూమిని ఆ వ్యక్తి అక్రమంగా ఎక్కించుకున్నాడని అతనితోటి సంతకాలు పెట్టించుకొని రండి మీకు భూమి మీకు చేసి పెడతామని అధికారులు అంటున్నారని మీరు భూమిని అమ్మలేదన్నట్టుగా సదరు వ్యక్తి ద్వారా పత్రాలు రాయించుకొని రావాలని అధికారులు చెబుతున్నారని పోలీస్ స్టేషన్కు వెళ్లినా గాని నాకు న్యాయం జరగటం లేదని తిరిగి నాపైనే కేసులు పెట్టిస్తున్నారని ఇట్టి భూమి విషయమై గతంలో ఆర్డీవో, కలెక్టర్ కి కూడా దరఖాస్తులు పెట్టడం జరిగిందని అయినా గాని నాకు న్యాయం జరగలేదని వాపోతున్నారు అధికారుల నిర్లక్ష్యం ఒకపక్క, ఒకరి భూమిని ఒకరికి పట్టా చేయటం రెండవ కారణం, ఇట్టి విషయాలపై ఏ అధికారి కూడా స్పందించకపోవడం మూడో కారణం, సదరు వ్యక్తికి సహాయం చేయకుండా ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టివేస్తున్నారని గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టించి తమ భూమిని తనకు ఇప్పించవలసిందిగా కోరినప్పుడు అదే సదరు వ్యక్తులు మీ భూమిని నీకు పట్టా చేపిస్తామని కాగిత పూర్వకంగా రాసిచ్చారని కానీ మరలా తిరగబడి మా భూమి నీకెందుకు రాసిస్తామని తనపై దాడి చేయడం జరిగిందని కొంతమంది ప్రోత్బలంతో మరో గ్రామమైనటువంటి దొరల సమక్షంలో పంచాయతీ కోసం పిలిపించి అక్కడ దొరల సమక్షంలో మీరు కుల పంచాయతీ చేసుకొండని చెప్పడం జరిగిందని కుల ప్రకారం కూడా సదర వ్యక్తులు వినే పరిస్థితిలో లేరని తనను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తూ తన భూమిని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వం నుండి నాకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లును కూడా కట్టనీయకుండా చేస్తున్నారని ఇల్లు కట్టుకునే స్థలానికి వెళ్లాలంటే దారి లేకుండా నా పొలానికి దారి లేకుండా చేస్తున్నారని వాపోయాడు. ఇట్టి విషయంపై ఇప్పటికైనా అధికారులు స్పందించి నాకు న్యాయం చేయవలసిందిగా నాకు రక్షణ కల్పించవలసిందిగా కోరుచున్నాడు, మౌలికి రికార్డుల పరంగా అన్ని ఆధారాలు భూమి నాదే అంటూ నా దగ్గర ఆధారాలు ఉన్నాయని మౌలికంగా తన దగ్గర ఉన్న ఆధార పత్రాలను కూడా మీడియాకు చూపించడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారి నుంచి నాకు రక్షణ కల్పించవలసిందిగా నా భూమికి నేను వెళ్లే విధంగా నాకు దారి చూపించవలసిందిగా కలెక్టర్, ఎమ్మార్వో, స్థానిక మంత్రి ని కూడా ప్రాదేపడుతున్నానని నాకు న్యాయం చేయవలసిందిగా కోరుచున్నన్నానని తెలియజేశారు.

## స్థానిక సంస్థ ల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

మధుసూదనాచారి, సీనియర్ నాయకులు చిరుమళ్ల రాకేష్, ఉపేంద్రాచారి,కోతి కిశోర్ గౌడ్ లతో కలిసి శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్ని రంగాలలో తీరని అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మంత్రిమండలిలో కేవలం మూడంటే మూడు పదవులు మాత్రమే ఇవ్వడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు. మున్నూరుకాపు, యాదవ, ముస్లిం, లంబాడీ కుర్మ, చాకలి కులాలకి మంత్రివర్గంలో చోటివ్వకపోవడం బాధాకరమని ఎంపీ రవిచంద్ర అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన హయాంలో బీసీలకు సముచిత ప్రాధాన్యతనిచ్చి గౌరవించారని చెప్పారు.అసెంబ్లీ స్పీకర్ గా మధుసూదనాచారి, శాసనమండలి చైర్మన్ గా స్వామిగౌడ్, మంత్రులుగా ఈటల రాజేందర్,గంగుల కమలాకర్,జోగు రామన్న,తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, పద్మారావు గౌడ్, కేశవరావు,డీ.శ్రీనివాస్,బండా ప్రకాష్ ముదిరాజ్ లను రాజ్యసభకు పంపి గౌరవించారని పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగర మేయర్లుగా బొంతు రాంమోహన్, విజయలక్ష్మీ తదితరులకు పదవులిచ్చారని ఎంపీ వద్దిరాజు వివరించారు.కేసీఆర్ సుపరిపాలనకు పూర్తి భిన్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని,కులగణన సందర్భంగా కూడా బీసీల జనాభాను తక్కువ చేసి చూపారని గుర్తు చేశారు.తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని, ఇందుకోసం కాంగ్రెస్ పాలకులు కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ సాధించుకునేందుకు ఇదే సరైన సమయమని, ఇందుకు బీసీ కులాల వారందరం మరింత ఐక్యతతో పోరాడుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.బీసీలకు 42% రిజర్వేషన్స్ సాధనకు ప్రధాని నరేంద్రమోడీ వద్దకు వెంటనే అఖిలపక్షాన్ని తీసుకువెళ్లి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టేలా చిత్తశుద్ధితో కృషి చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు 42% రిజర్వేషన్స్ కోసం యుపీఏ పక్షాలతో కూడి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీవ్రతరం చేయాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ నాయకత్వంపై ఉందన్నారు.పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు బీసీల పక్షాన బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు.

# కోట్ల విలువైన భూమి కబ్జా పై అధికారుల మౌనమెందుకు

- ఆక్రమణ నుంచి స్వాధీనం చేసుకుంటేనే వేలం పాట.
- ఎన్వోసీ లేకుండా పంచాయతీ వారు అనుమతులు ఎలా ఇచ్చారు.
- అరుపులు కేకల మధ్య అధికారుల తీరు పై మండిపడ్డ రైతులు...
- మూడో సారి వాయిదా పడ్డ దేవాలయం భూముల కౌలు వేలం.



**నేలకొండపల్లి, జూన్ 27 ప్రజా జ్యోతి** కోట్ల విలువైన దేవాలయం భూములు కబ్జా కు గురవుతున్నా..అధికారులు మౌనమెందుకు వహిస్తున్నారని రైతులు మండిపడ్డారు....ఆక్రమణ కు గురైన భూములను స్వాధీనం చేసే వరకు వేలం పాట నిర్వహించటానికి వీలు లేదని... రైతులు అధికారులు నిలదీశారు.. వేలం పాటను మూడో సారి అడ్డుకున్నారు...

**నేలకొండపల్లిలోని శ్రీ వేణు గోపాలస్వామి**

దేవాలయం కు చెందిన 13.20 ఎకరాల భూములకు సంబంధించి –శుక్రవారం దేవాలయం ఆవరణలో వేలం పాట నిర్వహించారు. కానీ స్థానిక రైతులు వేలం పాట ను నిర్వహించనీయలేదు. కోట్ల విలువైన స్థానిక రైతులు వేలం పాట ను నిర్వహించనీయలేదు.కోట్ల విలువైన భూములను కొంత మంది పెద్దలు ఆక్రమించుకున్నారని..ఆక్రమణ భూమి స్వాధీనం చేసే వరకు వేలం పాట జరపొద్దని అడ్డుకున్నారు. కోట్ల విలువైన భూమి కబ్జా కు గురైనప్పటికీ రెవిన్యూ, దేవాదాయ శాఖ అధికారులు మీనమేషాలు లెక్కవేయటం పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని రైతులు నిలదీశారు. కాగా పంచాయతీ అధికారులు దేవాదాయ శాఖ అధికారులు ఎన్వోసీ లేకుండా అనుమతులు ఇస్తున్నారని సంబంధిత అధికారులు చెప్పటం తో స్థానిక రైతులు పంచాయతీ అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలలు గా దేవాలయం భూములు హద్దులు తెల్చాలని...రైతులు రెవిన్యూ, దేవాదాయ శాఖ అధికారులకు దరఖాస్తులు చేస్తున్నప్పటికీ పట్టించుకోకపోవటంతో రైతులు వారి తీరు పై మండిపడ్డారు. అరుపులు, కేకల మధ్య వేలం పాట జరపటానికి వీలు లేదని...హద్దులు నిర్ణయించిన తరువాతనే వేలం పాట నిర్వహించాలని డిమాండ్ చేశారు. దీంతో మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ అల్లం రవి మాట్లాడారు..పది రోజులలో సర్వే చేసి రిపోర్టు ఇస్తామని చెప్పారు. అయినప్పటికీ రిపోర్టు వచ్చి...ఆక్రమణ నుంచి భూమి ని స్వాధీనం చేసుకున్న తరువాతనే వేలం పాట చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు. దీంతో వేలం పాట మూడో సారి కూడ వాయిదా పడింది.. దేవాలయం భూమి ని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకునేందుకు క్షేత్ర స్థాయి లో . అవసరమైతే... న్యాయ పోరాటం చేసేందుకు రైతులు సిద్ధం గా ఉండాలని రైతులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జమలాపురం దేవస్థానం " రైతులు తిర్మానించారు. ఈ కార్యక్రమంలొ జమలాపురం దేవస్థానం ఈవో కె.జగన్మోహాన్రావు, దేవాదాయ శాఖ అధికారులు శ్రీనివాస్, మురళీ, రైతు ప్రతినిధులు వంగవీటి నాగేశ్వరరావు,కొండలు,పసుమర్తి శ్రీనివాస్, జెగ్రిపోతుల అంజిని, కృష్ణా రావు, దాసరి రామారావు, కాసాని లింగయ్య, కడియాల నరేష్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటుకు విరాళం అందజేత





**నేలకొండపల్లి, జూన్ 27ప్రజా జ్యోతి :**నేలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడానికి గాను అదే గ్రామానికి చెందిన ప్రజావేదిక డైలి పేపర్ సిఇఓ గంజికుంట్ల వెంకన్న రూ 25 వేల రూపాయలను నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్‌కు అందజేశారు. ఈ సెందర్భంగా ఎస్సె మాట్లాడుతూ. సిసి కెమెరాలు గ్రామంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అపరిచితుల కదలికలను గుర్తించడానికి దోహదపడతాయన్నారు.ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సిసి కెమెరాలను ఎంతోగానో ఉపయోగపడతాయన్నారు. చాలా నేరాల్లో నింధి తులు దోషులుగా రుజువు కావడానికి సీసీ కెమెరాల సాక్ష్యం ఎంతగానో ఉపయోగపడిందన్నారు.. సీసీ కెమెరాల వల్ల నేరాలు జరుగకుండా నియత్రించినట్లయితే ఇంకా ప్రజలు అప్రమత్తంగా ఉండడానికి ఉపకరిస్తుంధన్నారు ప్రజల పోలీసుల మధ్య సమన్వయంతో నేరాలు సాధ్యపడుతుందని ఎస్సె తెలిపారు. సీసీ కెమెరాల సాక్ష్యం కోర్టులో చాలా ముఖ్యమని నింధితులు తప్పించుకునే అవకాశం ఉండదని చెప్పారు. ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించినట్లు తెలియజేసారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది కానిస్టేబుళ్లతో సమానమని, 24 గంటలు 365 రోజులు నిర్విరామంగా నిరంతరాయంగా సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని తెలిపారు.గంజికుంట్ల వెంకన్నను ఎస్సె సంతోష్‌తో పాటు గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ ఎస్కే ఖాసీం,చెన్నారం పిఏసిఎస్ చైర్మన్ చింత నిప్పు సైదులు, చెన్నారం మాజీ సర్పంచ్ ఎస్కే మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# రక్త పరీక్ష కేంద్రాలు పర్మిషన్ లేకుంటే సీజ్

- డిప్యూటీ డిఎంహెచ్వో సీతారాం.
- సీజనల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండండి..



**సత్తుపల్లి జూన్27(ప్రజా జ్యోతి )** రక్త పరీక్ష కేంద్రాలకు పర్మిషన్ లేకుంటే సీజ్ చేస్తామని డిప్యూటీ డిఎంహెచ్ఓ తలారి సీతారాం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల రైతు వేదికలో రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అనేక రక్త పరీక్ష కేంద్రాలు పర్మిషన్ ఉండటం లేదని, కేంద్రాలలో ధరలు పట్టిక కచ్చితంగా ఏర్పాటు చేయాలని, డెంగ్యూ టెస్టులను ప్రభుత్వ వైద్యశాలలో ఎలిసా టెస్ట్ ద్వారానే నిర్ధారణ చేయాలని, ల్యాబ్ నుండి వచ్చే వ్యర్థాలను ప్రోటోకాల్ పాటించాలని, ప్రతి ల్యాబ్ మెడికల్ ఆఫీసర్ పరిధిలో పనిచేయాలని అన్నారు. ఎవరైనా లాబ్ లలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఖచ్చితంగా సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల మొత్తంగా ఉండాలని, వర్షాకాల రీత్యా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంగారం పీహెచ్సీ వైద్యుడు డాక్టర్ అవినాష్, డిప్యూటీ సూపర్డెంట్ వేణుగోపాల్ వైద్య సిబ్బంది , ల్యాబ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# నన్ను గెలిపించండి...

- నేలకొండపల్లి మేజర్ పంచాయతీ కి పోటీ సై...
- మీ వెంట ఉంటాను...
- పట్టణంలో అన్ని వసతులు ఏడాదిలోనే ఏర్పాటు చేస్తా..
- దేవాలయం పూజారి...ఆసక్తికర వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్గా మారి...
- చక్కర్లు కొడుతున్న వైనం.



**నేలకొండపల్లి, జూన్27ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ గా తాను పోటీ చేయనున్నానని... పట్టణంలో కావాల్సిన మౌళిక వసతులను ఏడాదిలోనే ఏర్పాటు చేస్తానని... తనను గెలిపిస్తే... మీ వెంట ఉంటానని.. చేసిన వ్యాఖ్యలు వైరల్గా మారాయి... ఈ వ్యాఖ్యలు నాయకులు చేస్తే కామన్... కానీ ఇక్కడ చేసింది మాత్రం ఓ దేవాల యం కు చెందిన పూజారి చేశారు. దీంతో సోషల్ మీడియాలో వైరల్ గా మారి... చక్కర్లు కొడుతున్నాయి. దీంతో పట్టణంలో చర్చంశనీయంగా మారాయి......నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయం కు చెందిన పూజారి కొడవటిగంటి శివయ్య అనే పూజారి చేసిన వ్యాఖ్యలు ఆదివారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. చర్చంశనీయంగా మారాయి. తాను రానున్న పంచాయతీ ఎన్నికలలో నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ గా బరిలోకి దిగుతున్నానని.. మీరు దీవిస్తే తాను నిజాయితీగా పని చేస్తానని పేర్కొన్నారు. అన్ని వార్డులలో సమస్యలు లేకుండా చేస్తా.. జనన, మరణ సర్టిఫికెట్ల మీ ఇంటికే వచ్చి అందిస్తానని.. ప్రతీ సమస్యను నా సమస్యగా తీసుకుని...48 గంటలలో పని చేస్తానని పేర్కొన్నారు. నాకు ఎలాంటి. వ్యాపారాలు లేవు...అందుకే మీ వెంటే ఉంటానని అన్నారు. పట్టణంలో కావాల్సిన ... గ్రంధాలయం, బస్టాండ్, హైవేకు ఎంట్రీ, ఎగ్జిట్, ఫైర్ స్టేషన్ భవనం ఇలా అత్యవసర పనులను ఏడాదిలోనే నిర్మిస్తానని పేర్కొన్నారు. ఎక్కడా రాజీ పడకుండా నిస్వార్ధంగా సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఏ సమస్య అయినా నా దృష్టికి తీసుకరండి అంటూ...అతి త్వరలోనే ప్రతీ ఇంటిని సందర్శించి...మీ ఆశ్వీరాదం తీసుకుంటానని తమ దీవెనలు కావాలని పలు హామీలు ఇస్తూ సోషల్ మీడియా ద్వారా అభిప్రాయం ను చెప్పారు. ఓ దేవాలయం కు చెందిన పూజారి ప్రత్యక్ష ఎన్నికలలో పోటీ చేస్తానని చెప్పటం...అది వైరల్ గా మారటంతో ఆదివారం నేలకొండపల్లి లోని నాయకులు, ప్రజల మధ్య చర్చంశనీయంగా మారింది. సోషల్ మీడియా లో చక్కర్లు కొడుతుంది.

# రోడ్డెక్కిన తెలంగాణ ఉద్యమకారులు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామన్న 250గజాల స్థలం ,10 లక్షలు ఇంటి నిర్మాణం కి ఆర్థిక సహాయం,ఉద్యమకారులకు పెన్షన్,హెల్త్ కార్డ్ లు తదితర హామీలను వెంటనే నెరవేర్చాలని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడంలేదని నిరసిస్తూ వందలాది మంది తెలంగాణ ఉద్యమకారులతో ఖమ్మం లో ని స్థానిక మయూరి సెంటర్ నందు రాస్తారోకో నిర్వహించడం జరిగింది.సోనియా గాంధీ ఇచ్చిన 6 వ గ్యారెంటీ ని వెంటనే అమలు చేయాలని లేకపోతే వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా ఉద్యమకారులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ డా కే. వి. కృష్ణారావు,జిల్లా అధ్యక్షుడు పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్,పగడాల నరేందర్ లింగనబోయిన సతీష్,జడల వెంకటేశ్వర్లు,నెల్లూరి అచ్యుతరావు, బచ్చల పద్మా చారి,పాలకుర్తి కృష్ణ, ఎల్ హెచ్ పి ఎస్ చౌహాన్, సీపీఐ పార్టీ నాయకులు సింగ్ నరసింహారావు,మేకల శ్రీనివాస్ దేవిరెడ్డి విజయ్,గాదె లక్ష్మీనారాయణ,ఎస్కే సైదా,సిహెచ్ సీతామహాలక్ష్మి,ఫోరం జిల్లా మహిళ అధ్యక్షురాలు రెడ్డబోయిన వరలక్ష్మి,తీగల సతీష్,పునుకుల కోటేశ్, బత్తిని మధు గౌడ్,బురాన్, అసిఫ్ అహ్మద్,కోడిరెక్క ఉమాశంకర్,నెమలికొండ వంశీ,చావ రమేష్,వాసీం ఖాన్,ఈదుల రాజేష్,బెల్లంకొండ చైతన్య,బాణోత్ రమేష్,దరిపల్లి వీరబాబు,బాలకృష్ణ,కొమ్ము కృష్ణ,కొరివి ధనలక్ష్మి, గ్లోరి, పోతురాజు రమ దేవి,మరియకుమారి, ఎస్.కె .నాగుల్ మీరా,రెడ్డి,అశోక్ సింగ్,గాజుల రవి,చల్లపల్లి అజయ్,అలవాల నాగేశ్వరరావు, మహంకాళి ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు రిజర్వాయర్ వద్ద సాగర్ ఎడమ కాలువ ఈటి నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు





**పాలేరు జూన్27 ప్రజా జ్యోతి** పాలేరు రిజర్వాయర్ దిగువు భాగాన సాగర్ ఎడమ కాలువ ఈటి నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాది నేని రమేష్, బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా బృందం గత ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు శిధిలమైన ఈటి పును నిర్మాణం పనులు పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత సెప్టెంబరులో మట్టి కట్టలు పోసి సాగు నీరు సరఫరా చేశారు అని ఏప్రియల్ 15 సాగర్ జలాలు సరఫరా నిలుపుదల చేసిన ప్రభుత్వం కనీసం రెండు నెలల పది రోజులు అవుతున్నా ఈటి నిర్మాణం పూర్తి చేయలేదు అని అన్నారు, ప్రభుత్వం ఆలస్యం గా టెండర్లు పిలవడం మూలం గా నిర్మాణం అలస్యం అవుతుంది అని అన్నారు, గత సెప్టెంబర్ లోనే ఈటీ నిర్మాణం శాశ్వత ప్రాతిపదికన చేపట్టాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించినప్పుడు టెండర్ల ప్రక్రియ ఎందుకు ఆలస్యం జరిగింది ని వర్షాకాలం సీజన్ ప్రారంభమై జిల్లాలో వరి నాట్లు ప్రారంభమై సాగర్ జలాలు సరఫరా చేయాల్సి న సమయం లో ఈటి పనులు మొదలు పెట్టడం సరికాదని అన్నారు. జిల్లా అధ్యక్షుడు మాది నేని రమేష్ మాట్లాడుతూ నాగార్జున సాగర్ పైన ఉన్న ప్రాజెక్టులకు భారీ వరద వస్తున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు ఈటి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు బిక్కసాని గంగాధర్, చింత నిప్పు చలపతిరావు, దుగ్గి కృష్ణ, తూళ్లూరు నాగేశ్వరరావు, మల్లెల సన్మధరావు, తోటకూర రాజు, చెరల రాధాకృష్ణ,వేన్ను ఉపేందర్, దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, వజ్జా రామారావు, సంక్రాంతి పురుషోత్తం, మాడపాటి రాజేష్ పాల్గొన్నారు.

## మమతకు ఘన నివాళులర్పించిన మాజీ సర్పంచ్

- అంత్యక్రియలకు 5వేలు సాయం



**కారేపల్లి , జూన్27, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని అప్పయి గూడెం పంచాయితీకి చెందిన కాంగ్రెస్ నాయకులు పులసం భద్రయ్య సతీమణి పులసం మమత(42) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ అజ్మీర అరుణ, నాయకులు అజ్మీర వీరన్న, సొసైటీ డైరెక్టర్ బాణోత్ హిరలాల్ లు మమత పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ అంతక్రియల ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో అజ్మీర బిచ్చ, మాజీ ఎంపీటీసీ వాంకుడోత్ సుక్య, భూక్యా రాంకి, నంది యా నాయక్, దరావత్ దేవీలాల్, గుగులోత్ మోహన్, రమేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, కృష్ణ, నాగేంద్రబాబు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులకు ఎంతో మేలు

- యూరియా తగినంత మోతాదులో వాడాలి
- మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి



**పాలేరు జూన్ 27 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలంలోని కొత్తూరు గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల అనేక లాభాలు ఉన్నాయని, భూమి యొక్క జీవశక్తి పెరుగుతుందని, భూమి నాణ్యత మెరుగుపడుతుందని తద్వారా నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం మెరుగుపడుతుందని, నాణ్యమైన కలుషితం కాని ఆహారం లభిస్తుందని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయంలో జీవన ఎరువులు, గోమూత్రం, వేప సంబంధిత కషాయాలు, వర్మీ కంపోస్ట్, పుల్లటి మజ్జిగ వంటివి ఉపయోగించాలని తెలియజేశారు. అనంతరం అధిక యూరియా వాడకం వల్ల కలిగే అనర్థాలను తెలియజేశారు. నానో యూరియా వాడకం మరియు భాస్వరం కరిగించే బ్యాక్టీరియా గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సౌమ్య , సాయిరాం రైతులు పాల్గొన్నారు.

## వైద్యాధికారికి సమ్మె నోటీసు ఇచ్చిన హెల్త్ వర్కర్లు



**కారేపల్లి, జూన్27, ప్రజా జ్యోతి:** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మిక చట్టాలను పునరుద్ధించాలని డిమాండ్ చేస్తూ జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నట్లు శుక్రవారం ఆశా వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో సింగరేణి మండల వైద్యాధికారి డాక్టర్ బి.సురేష్ కు సమ్మెనోటీస్ అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తీసుకరావటంతో కార్మికులకు ఉద్యోగ భద్రత కరువుతుందని, స్కీమ్ వర్కర్లు అయిన ఆశాలకు స్థిరమైన కనీస వేతనం నిర్ణయించకుండా మోసం చేస్తుందన్నారు. దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయటం ద్వారా కార్మిక శక్తి చాటుదామన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు ఎల్లెబోయిన రాధ, మండల అధ్యక్షకార్యదర్శులు వాంకుడోత్ కమల, జంగ కళ్యాణి, నాయకురాళ్లు సీహెచ్.పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఎంబీసి నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జ్యోతి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జూలై 12 లోపు నైపుణ్య శిక్షణ కోసం ఆసక్తి , అర్హత గల ఎంబీసి నిరుద్యోగ యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంబీసీ నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ నైపుణ్య శిక్షణ నాలుగు రోజులు హైదరాబాద్ లో అందించడం జరుగు తుందని, శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజన సదుపాయం, ట్రావెలింగ్ అలవెన్సు, వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులకు 21 నుంచి 30 సంవత్సరాల వరకు వయస్సు ఉండాలని, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలని, ఎంబిసి 36 కులాల వారికి మాత్రమే ఈ శిక్షణ కార్యక్రమం ఇవ్వటం జరుగుతుంది., వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల వరకు ఉండాలని అన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జూలై 12 లోపు tgobmms.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకొని, దరఖాస్తు ఫారానికి ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, విద్యార్హత సర్టిఫికెట్లను జత చేసి ఖమ్మం కలెక్టరేట్ లో ఉన్న బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జూలై 14 లోపు సమర్పించాలని, నిరుద్యోగ ఎంబీసీ యువతీ, యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సిపిఎం నాయకురాలు మోకళ్ళ లక్ష్మి మృతి

- నివాళ్లు అర్పించిన సిపిఎం నాయకులు




**కారేపల్లి, జూన్27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని బాజుమల యిగూడెం గ్రామానికి చెందిన సీపీఐ ( ఎం ) సానుభూతిపరురాలు మోకళ్ళ లక్ష్మి(62) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ కడ వరకు ఎర్రజెండాను వీడక పార్టీ పోరాటాలలో పాలుపంచుకుందన్నారు. ఆమె మృతి కుటుంబానికి, పార్టీకి తీరని లోటన్నారు. నివాళ్లు అర్పించిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు మన్నెం బ్రహ్మయ్య, మద్దెలనాగయ్య, అజ్మీర శోభన్‌బాబు, వల్లబోయిన కొండలరావు, పోతురాజు చందర్‌రావు, మెరుగు రాములు, ఎస్‌కె.చిన్నసైదులు, మోకాళ్ళ రాములు, కోటేశ్వరరావు, లక్ష్మన్‌రావు, రామారావు, శేరు లలితమ్మ, ఎర్ర బోడు మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పులసం మమత భౌతికకాయానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**కారేపల్లి, జూన్ 27, ప్రజా జ్యోతి:** ఉమ్మడి సింగరేణి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ గా పనిచేసిన పులసం భద్రం సతీమణి మమత గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ శుక్రవారం ఉదయం ఆమె స్వగ్రామం అప్పాయిగూడెం లో మరణించినారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల మండల కాంగ్రెస్ నాయకులుఆమె భౌతిక దేహానికి శ్రద్ధాంజలి ఘటించి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, దహన సంస్కా రాల ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయము అందించారు.

## జూన్29న ఉచిత మెగా వైద్య శిబిరం... డాక్టర్ కట్టా శివాజీ



**సత్తుపల్లి జూన్ 27 (ప్రజాజ్యోతి) :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 29న తారీఖున మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయుచున్నట్లు ఐ ఎం ఏ అధ్యక్షులు, సత్యవతి కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ కట్టా శివాజీ శుక్రవారం తెలియజేశారు. జూలై 1న డాక్టర్స్ డే సందర్భంగా సామాన్యులకు ఉచిత వైద్యం అందించే ధోరణిలో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేయుచున్నాము అని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసన సభ్యు రాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్, ఇతర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉచితంగా పరీక్షల నిర్వహించి, మందులు అందజేస్తామని అన్నారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00గంటల వరకు జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, హస్తమాలజీ, డెర్మటాలజీ, డెంటిస్ట్, ఈ.ఎన్.టి వంటి ప్రముఖ వైద్యులు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. కావున నియోజకవర్గంలోని ప్రజలం దరూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జై భీం జై బాపు జై సంవిధాన్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలి

- కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన జిల్లా లోని బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులతో, జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ మండల కో ఆర్డినేటర్ లతో మరియు ఖమ్మం నగరం లోని డివిజన్ ఇంచార్జ్ లతో సమావేశం నిర్వహించనైనది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జిల్లా అన్ని మండలాలలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమము ను ప్రతి గ్రామంలో నిర్హించారని ఇంకా నిర్వహించని గ్రామాలలో యుద్ధ ప్రాతి పదికపై నిర్వహించాలని ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు మండల కో ఆర్డినేటర్ లు మండల అధ్యక్షులతో కో ఆర్డినేట్ చేసుకొని అన్ని గ్రామాల్లో పూర్తి చేయాలని, అదే విధంగా మండల అధ్యక్షులు గ్రామ కమిటీలు త్వరగా పూర్తి చేయాలని, ఖమ్మం నగర డివిజన్ ఇంచార్జి లు డివిజన్ అధ్యక్షులు ఎన్నిక త్వరిత గతిన నిర్వహించి జిల్లా కాంగ్రెస్ కా ర్యాలయం సంజీవరెడ్డి భవన్ లో అం దజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో వీరితో పాటు టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, మే యర్ పునుకొల్లు నీరజ, జిల్లా అను బంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతా రాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు, జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ మండల కో ఆర్డినేటర్ లు, డివిజన్ ఇం చార్జిలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్





**నేలకొండపల్లి, జూన్ 27 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ సమావేశం అధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చకపోవడంతో నీటి మూటలుగానే మిగిలాయని విమర్శించారు. పిఆర్సి నివేదికను తెప్పించుకుని 2023 జూలై 1 నుండి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు, డిఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ, యుఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సమ్మెకాలపు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. గురుకులాల పని వేళలు శాస్త్రీయంగా నిర్ణయించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అనుకూలంగా మార్చాలని కోరారు. బడ్జెట్ లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని, ఎన్ఈపి-2020 ని రద్దు చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అన్ని ప్రాథమిక పాఠశాలల్లో నర్సరీ, కేజీ తరగతులు ప్రవేశపెట్టి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కోరారు. 50 పైబడి విద్యార్థులు ఉన్నచోట తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం ఇదేవిధంగా ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తే ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచుటకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున కృషిచేయాలని, బాధ్యతగా పనిచేసి విద్యారంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, కుటుంబ సర్వే పైకం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కట్టా పద్మ, రావెళ్ల అరవింద్ కుమార్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ్యోతి, తొర్తి గురవయ్య, నవాబ్ సాహెబ్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శిగా జమ్మి జైపాల్




**తిరుమలాయపాలెం, జూన్ 27, ప్రజా జ్యోతి:** హైదరాబాద్ నాంపల్లి టిఎన్జిఓ భవన్ లో శుక్రవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండల కేంద్రానికి చెందిన టీఎన్జీవోస్ సీనియర్ నాయకులు జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, ఖమ్మం జిల్లాకు చెందిన గంగవరపు బాలకృష్ణ ను రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకొని కార్యదర్శి పదవిలో నియమించారు. గతంలో వీరు ఖమ్మం జిల్లా కార్యవర్గం లో కీలక బాధ్యతలు నిర్వహించినారు. ఈ పదవుల్లో మూడేళ్ల పాటు కొనసాగుతారు. రాష్ట్ర కార్యవర్గం లో కీలక పదవులు ఇచ్చి ఖమ్మం జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చినందు కు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మారం జగదీశ్, ముజీబ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రస్తుతం ఎన్నిక కాబడిన ఇరువురు పూర్తి స్థాయి లో ఉద్యోగుల కు అందుబాటు లో ఉంటారని తెలియజేశారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగుల పిఆర్సి కి సంబంధించి అనేక విషయాలు ఈ కార్యవర్గ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా టీఎన్జీవో నాయకులు కొమరగిరి దుర్గాప్రసాద్, యర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన తిరుమలాయపాలెం మండలం ప్రముఖులు

టి ఎన్ జి ఓస్ యూనియన్ కేంద్ర సంఘంలో కార్యదర్శి పదవి పొందిన జయపాల్ విజయకుమార్ ను పలువురు ప్రముఖులు అభినందించింది శుభాకాంక్షలు తెలియజేసారు. మాజీ ఎం పి పి కొప్పుల అశోక్, బందెల నాగార్జున, భాస్కర్ యాదవ్, సొసైటీ మాజీ అధ్యక్షులు పూసులురి పుల్లయ్య, కమ్మకోమటి నాగేశ్వరరావు, పప్పుల సుధాకర్, ఎలువారిగూడెం మాజీ సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి, మందడి ఇజ్రాయిల్, ఉండేటి ప్రకాష్, పూజ వెంకటరత్నం, దోమల రమేష్, కొప్పుల దిలీప్, కొప్పుల రాజేష్ తిరుమలాయపాలెం మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు.

# ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కట్ల రంగారావుకు ఘన సన్మానం



**తల్లాడ, జూన్ 27 (ప్రజాజ్యోతి ) :** వైరాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్ల రంగారావు పిసిసి జనరల్ సెక్రెటరీగా నియామకం పట్ల ఐ ఎన్ టి యు సి మిషన్ భగీరథ కార్మికులు శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి స్వీట్ పంచారు. ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుక చౌదరికి అత్యంత సన్నిహితులుగా ఉన్న కట్ల రంగారావు కాంగ్రెస్ పార్టీలో చిన్నతనం నుంచే పార్టీ నమ్ముకుని ఉన్నారు. రంగారావు సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేయడంతో వైరాలో మిషన్ భగీరథ కార్మికులు ఘనంగా సన్మానించారు. బిఏ పూర్తి చేసిన కట్ల రంగారావు వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా యూత్ కాంగ్రెస్ కమిటీ చైర్మన్, జిల్లా టెలికం అడ్వైజరి మెంబర్, వైరా మండల వైస్ ఎంపీపీగా, జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీగా, నేషనల్ క్యూట్ బోర్డ్ మెంబర్, ఖమ్మం లోక్ సభ టాస్క్ ఫోర్స్ మెంబర్, ముషీరాబాద్ కోఆర్డినేటర్ గా, టిపిసిసి సెక్రెటరీగా కట్ల రంగారావు బాధితులు నిర్వహించారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన రేణుక చౌదరితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టి పీసీసీ కార్యదర్శి మహేష్ కుమార్ గౌడ్, తో పాటు పలువురు కాంగ్రెస్ పెద్దలకు కట్ల రంగారావు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ ఎన్ టి యు సి మిషన్ భగీరథ అధ్యక్షులు తలారి రాములు, ఖమ్మం జిల్లా ఐ ఎన్ టి యు సి మిషన్ భగీరథ ప్రధాన కార్యదర్శి అనుబోతు బాలకృష్ణ, వైరా సబ్ డివిజన్ అధ్యక్షులు పర్స రవి, రాష్ట్ర ట్రెజరీ ఖాజాపిర్, జిల్లా ట్రెజరీ చిత్తారు రాజబాబు, సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి గొడ్ల నరసింహారావు, కార్మికులు నవీన్, గోపి, సైదులు, అక్రమ్, పర్సా శీను, మిషన్ భగీరథ కార్మికులు పాల్గొన్నారు.

# ఈనెల 28న నేడు పి వై ఎల్ జిల్లా జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

- జిక్కుల భరత్ పి వై ఎల్ రాష్ట్ర నాయకులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్ జూన్ 27న (పగడాల వెంకన్న) నగర్ ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. నేడు అధికారంలోకి వచ్చే ముందు పాలకులు నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని ఉపాధి,అవకాశాలు కల్పిస్తామని,ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తామని యువతకు ఇచ్చిన హామీలను పాలకవర్గాలు విస్మరించారని పివైఎల్ రాష్ట్ర నాయకులు జిక్కుల భరత్ అన్నారు. ఖమ్మం నగరంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొనే మాట్లాడారు.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని,యువతకు ఇచ్చిన హామీని విస్మరించరు,కుల మతాల మధ్య అంతరాలు పెట్టి యువతనే పేడదవోలు పట్టిస్తున్న పరిస్థితి నేడు కొనసాగుతున్నది.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందు.ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకటించకపోవడం అనేది చాలా దుర్మార్గమైనది.రాష్ట్రంలో యువతకు మత్తులో మునిగి తేలుతూ డ్రగ్స్ కు అలవాటు పడి యువత మొత్తం కూడా చెడు అలవాట్లకు పాటుపడుతున్నారని, వారిని కాపాడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలు మీద ఉన్నదాన్ని వారు అన్నారు ఇప్పటికైనా దేశంలో రాష్ట్రంలో లక్షలాదిమంది నిరుద్యోగులు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉన్నది ఇప్పటికైనా రాష్ట్రంలో కేంద్రంలో అధికారం ఉన్న ప్రభుత్వాలు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని రేపు జరగబోయే పి వై ఎల్ జిల్లా జనరల్ కౌన్సిల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలను చర్చించి భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించుకుంటామని వారన్నారు .కావున జనరల్ కౌన్సిల్లో యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్న జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ ధరణ్ నగర అధ్యక్ష కార్యదర్శులు అశోక్ రవీందర్ నాయకులు చందు శివలాల్ రవి పాల్గొన్నారు.